ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
ఆదివారం 19 జులై 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# రాచర్ల బొప్పాపూర్ విద్యార్థికి స్టేట్ సిల్వర్ మెడల్....



ఎల్లారెడ్డిపేట జూలై 18 ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ పీఎంసీ ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థి పెద్దూరి అమర్ గొల్లపల్లి వాస్తవ్యుడు మెదక్ లో అండర్ 14 తెలంగాణ స్టేట్ మిడిల్ లాంగ్ డిస్టెన్స్ అథ్లెటిక్ మీట్లో విద్యార్థికి సిల్వర్ మెడల్ అండర్ 14 లో



# ట్రైనీ డీఎస్పీలకు.. సీపీ గౌస్ ఆలం పాఠాలు

- –దేశాన్ని కుదిపిన పిఎంజె కేసు... ట్రైనీలకు పాఠ్యాంశం
- –కేసు ఛేదన వెనుక అసలు వ్యూహాలు బోధించిన సీపీ
- – పిఎంజె కేసు ఛేదనపై ప్రత్యేక శిక్షణ
- – డీజీపీ ఆదేశాలతో పోలీస్ అకాడమీలో సెషన్

కరీంనగర్ క్రైం, జూలై 18, (ప్రజాజ్యోతి):దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పిఎంజె జ్యువెలరీ డెకాయిటీ కేసు ఛేదన ఇప్పుడు పోలీసు శిక్షణలో కేస్ స్టడీగా చోటు దక్కించుకుంది.తెలంగాణ పోలీసుల ప్రతిష్టను దేశస్థాయిలో నిలబెట్టిన ఈ ఆపరేషన్‌ను హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న 112 మంది గ్రూప్-1 ట్రైనీ డీఎస్పీలకు ప్రత్యేకంగా వివరించారు.రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఐపీఎస్ సుమారు మూడున్నర గంటల పాటు కేసు దర్యాప్తు వెనుక ఉన్న వ్యూహాలు, సాంకేతిక ఆధారాల సేకరణ,నిందితుల కదలికలను గుర్తించిన విధానం,అంతర్రాష్ట్ర సమన్వ

# విద్యార్థుల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తి నింపిన మాక్ పోలింగ్

- – ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో హెడ్‌బాయ్, హెడ్‌గర్ల్ ఎన్నికలు
- – నిజమైన ఎన్నికల తరహాలో పోలింగ్, కౌంటింగ్‌పై అవగాహన



సుల్తానాబాద్,: జూలై 18 (ప్రజా జ్యోతి) విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కు ప్రాముఖ్యతను పెంపొందించే లక్ష్యంతో సుల్తానాబాద్ మండలంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో హెడ్‌బాయ్, హెడ్‌గర్ల్ ఎన్నికలను నిజమైన ఎన్నికల మాదిరిగా నిర్వహించారు. ఓ వైపు పాఠశాల విద్యార్థి నాయకత్వాన్ని ఎన్నుకునే ప్రక్రియ చేపట్టగా, మరోవైపు శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల తరహాలో పోలింగ్, ఓటింగ్, కౌంటింగ్ విధానాలపై విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కల్పించడం

# ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల అమలులో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి



- –ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య
- –గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ పాఠశాలల్లో ఒక్క సీటు కూడా ఖాళీగా ఉండరాదు
- –ఐడీఓసీలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్

పెద్దపల్లి ప్రతినిధి, జూలై-18: ప్రజా జ్యోతి;ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డీసీపీ రాంరెడ్డి,

# అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

## మూడు ట్రాక్టర్లు సీజ్.. ముగ్గురు నిందితులపై కేసులు నమోదు



# విద్యార్థుల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తి నింపిన మాక్ పోలింగ్

- ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో హెడ్‌బాయ్, హెడ్‌గర్ల్ ఎన్నికలు
- నిజమైన ఎన్నికల తరహాలో పోలింగ్, కౌంటింగ్‌పై అవగాహన



**సుల్తానాబాద్,: జూలై 18 (ప్రజా జ్యోతి)** విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కు ప్రాముఖ్యతను పెంపొందించే లక్ష్యంతో సుల్తానాబాద్ మండలంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో హెడ్‌బాయ్, హెడ్‌గర్ల్ ఎన్నికలను నిజమైన ఎన్నికల మాదిరిగా నిర్వహించారు. ఓ వైపు పాఠశాల విద్యార్థి నాయకత్వాన్ని ఎన్నుకునే ప్రక్రియ చేపట్టగా, మరోవైపు శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల తరహాలో పోలింగ్, ఓటింగ్, కౌంటింగ్ విధానాలపై విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కల్పించడం విశేషంగా నిలిచింది. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ పర్యవేక్షణలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా సాగింది. ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు, రహస్య ఓటింగ్, బ్యాలెట్ బాక్స్‌లో ఓటు వేయడం, అనంతరం ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశను ఎన్నికల సంఘం నిర్వహించే విధానాన్ని అనుసరిస్తూ నిర్వహించారు. హెడ్‌బాయ్, హెడ్‌గర్ల్ పదవులకు మొత్తం 18 మంది విద్యార్థులు నామినేషన్లు దాఖలు చేయగా, పరిశీలనలో 3 నామినేషన్లు తిరస్కరించారు. అనంతరం ఇద్దరు అభ్యర్థులు ఉపసంహరించుకోవడంతో, తుది పోటీలో 13 మంది అభ్యర్థులు నిలిచారు. వారికి ప్రత్యేక ఎన్నికల గుర్తులు కేటాయించి బ్యాలెట్ పత్రాల ద్వారా ఓటింగ్ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులందరూ ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకుని ఎన్నికల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ, విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ప్రజా స్వామ్య వ్యవస్థ, ఎన్నికల నిర్వహణ, ఓటు విలువపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరమన్నారు. భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా అనుభవించడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణా లు, బాధ్యతాయుత భావన, క్రమశిక్షణ, ప్రజాస్వామ్య విలువల పట్ల గౌరవం పెంపొందుతుందని పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు ఎన్నికల అధికారులుగా వ్యవహరించి మొత్తం ప్రక్రియను విజయవంతంగా నిర్వహించగా, ఈ వినూత్న కార్యక్రమాన్ని త ల్లిదండ్రులు, విద్యావేత్తలు అభినందించారు. విద్యార్థులకు ప్రజాస్వా మ్యంపై ఆచరణాత్మక అవగాహన కల్పించిన ఈ మాక్ పోలింగ్ కార్యక్రమం ఆదర్శప్రాయంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# రూ.2.55 కోట్లతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులకు శ్రీకారం

### బొంపెల్లి

### --తెనుగుపల్లి బీటీ రోడ్డుకు శంకుస్థాపన



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 18 (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల, నిట్టూరు, తుర్కల మద్దికుంట, బొంపల్లి, రాగినేడు, అప్పన్నపేట గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో రూ. 2.55 కోట్ల డీఎంఎఫ్‌టీ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం పెద్దకల్వలలో రూ. 5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించడంతో పాటు బొంపెల్లి ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి తెనుగుపల్లి వరకు రూ. 50 లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తో ందన్నారు. పెద్దపల్లి మండలం, పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఇప్పటికే రూ. 5.70 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తూ విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రభుత్వ బడులను ప్రైవేటుకు ధీటుగా తీర్చిదిద్దుతున్నామని, ప్రజ లంతా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలకు
# రెండు బీటెక్ కోర్సులకు అనుమతి

## ...ఈఏపీసెట్ రెండో విడత కౌన్సెలింగ్‌లో ..అందుబాటులోకి సీఎస్ఈ (ఐఓటీ), సీఎస్ఈ (డేటా సైన్స్) కోర్సులు



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 18 (ప్రజాజ్యోతి):** స్థానిక ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్)కు 2026-27 విద్యా సంవత్సరానికి జేఎన్‌టీయూహెచ్ అనుమతితో బీటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఐఓటీ), కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) నూతన కోర్సులను తెలంగాణ ఈఏపీసెట్ రెండో విడత కౌన్సెలింగ్‌లో ప్రవేశపెట్టేందుకు అనుమతి లభించింది. ఈ సందర్భంగా కళాశాల వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, డాక్టర్ దాసరి మమతా రెడ్డి మాట్లాడుతూ.. 2008లో స్థాపించబడిన ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఉద్యోగావకాశాలు అధికంగా ఉన్న నూతన కోర్సులను ప్రవేశపెడుతూ వస్తోందన్నారు. జేఎన్‌టీయూహెచ్, రాష్ట్ర ప్రభుత్వ అనుమతులతో సీఎస్ఈ (ఐఓటీ), సీఎస్ఈ (డేటా సైన్స్) కోర్సులను ఈఏపీసెట్ రెండో విడత కౌన్సెలింగ్‌లో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. అటానమస్ హోదా, నాక్ గుర్తింపు, కేంద్ర ప్రభుత్వ ఆమోదంతో ఎంఎస్‌ఎంఈ ఇంక్యుబేషన్ సెంటర్ కలిగిన కళాశాలగా ట్రినిటీ ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. ఇప్పటి వరకు వేలాది మంది విద్యార్థులు ఇక్కడ విద్యాభ్యాసం చేసి దేశ, విదేశాల్లోని ప్రముఖ బహుళజాతి సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు కళాశాల విద్యా ప్రమాణాలు, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, ఆధునిక సౌకర్యాలు, మెరుగైన ప్లేస్‌మెంట్ అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలను తొలి ప్రాధాన్యతగా ఎంపిక చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేషన్, ఏవో సురేష్, రాజిరెడ్డి, చొప్పరి వంశీ, విభాగాధిపతులు డాక్టర్ ఆరిఫ్, ప్రభాకర్, స్వాతి, లక్ష్మి, పద్మిని, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### రాచర్ల బొప్పాపూర్ విద్యార్థికి స్టేట్ సిల్వర్ మెడల్....




ఎల్లారెడ్డిపేట జూలై 18 ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ పీఎంసీ ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థి పెద్దూరి అమర్ గొల్లపల్లి వాస్తవ్యుడు మెదక్ లో అండర్ 14 తెలంగాణ స్టేట్ మిడిల్ లాంగ్ డిస్టెన్స్ అథ్లెటిక్ మీట్లో విద్యార్థికి సిల్వర్ మెడల్ అండర్ 14 లో సాధించాడు విద్యార్థి సిల్వర్ మెటల్ సాధించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిష్టారెడ్డి పి ఈ టి అక్బర్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థి ని విద్యార్థులు పలువురు అమర్ను అభినందించారు.

# ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల అమలులో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

-ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

-గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ పాఠశాలల్లో ఒక్క సీటు కూడా ఖాళీగా ఉండరాదు

-ఐడీఓసీలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై-18: ప్రజా జ్యోతి;**ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డీసీపీ రాంరెడ్డి, అదనపు కలెక్టర్లు బి. శ్రీరాములు,జె. అరుణ శ్రీలిలతో కలిసి జిల్లా అధికారులతో ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని వివరించారు. అలాగే గురుకులాలు, సంక్షేమ, గిరిజన రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, మోడల్ పాఠశాలల నిర్వహణ, మౌలిక వసతులు, విద్యా ప్రమాణాల పై సమీక్షించారు.ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో మాట్లాడి ఎస్సీ, ఎస్టీ బాధితుల పరిహారానికి సంబంధించిన 50 శాతం నిధులను విడుదల చేయించినట్లు తెలిపారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, ఓవర్సీస్ విద్యా పథకం, ఎస్సీ, ఎస్టీ బాధితుల పరిహారం, గురుకుల విద్యాసంస్థలకు సంబంధించిన పెండింగ్ నిధులు ఎంత ఉన్నాయో పూర్తి వివరాలను వెంటనే కమిషన్‌కు సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరులో ముఖ్యమంత్రితో సమావేశం నిర్వహించనున్నందున, పెండింగ్‌లో ఉన్న అన్ని నిధుల విడుదల అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లి, మిగిలిన నిధులన్నింటినీ విడుదల చేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు.జిల్లాలోని గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీబీవీలు), మోడల్ పాఠశాలల్లో ఒక్క సీటు కూడా ఖాళీగా లేకుండా పూర్తి విద్యార్థి సామర్థ్యంతో నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల భర్తీలో ఎస్సీ,ఎస్టీలకు అమలులో ఉన్న రిజర్వేషన్లను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.ఉపాధి కల్పనలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను తప్పనిసరిగా అమలు చేయాలని, ఉపాధి కల్పన కార్యాలయం, వారధి సొసైటీ ద్వారా ఔట్‌సోర్సింగ్ విధానంలో భర్తీ చేసే అన్ని ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు అమలులో ఉన్న రిజర్వేషన్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రిజర్వేషన్ విధానాన్ని పారదర్శకంగా అమలు చేసి, అర్హులైన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు న్యాయం జరిగేలా అన్ని శాఖలు చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ అధికారులను ఆదేశించారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టంలికింద ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి, నిబంధనల ప్రకారం సత్వర విచారణ నిర్వహించి ఛార్జిషీట్ దాఖలు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. నిజమైన బాధితులకు చట్టబద్ధంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు క్రమం తప్పకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి, సంక్షేమ పథకాల అమలులో జాప్యం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. కమిషన్ సూచించిన మేరకు పెండింగ్ నిధులకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి నిర్ణీత సమయంలో కమిషన్‌కు సమర్పిస్తామని తెలిపారు. విద్య, ఉపాధి, సంక్షేమం, జీవనోపాధి, గురుకుల విద్యాసంస్థల బలోపేతం, ఎస్సీ, ఎస్టీ వర్గాల సమగ్ర అభివృద్ధికి జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు,కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణికుంట ప్రవీణ్, ఆర్డీవోలు,బి.గంగయ్య, సురేష్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రవీందర్, ఏసిపి రమేష్ ,వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ డంప్ యార్డ్ అభివృద్ధి పనులకు రూ. 49 లక్షలు మంజూరు: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

### – మున్సిపల్ కమిషనర్, అధికారులతో కలిసి డంప్ యార్డ్ పరిశీలన



**వేములవాడ,జులై,18:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణ సమీపంలోని డంప్ యార్డ్ ప్రధాన రహదారి మరియు మరుగుదొడ్ల నిర్మాణ పనుల కోసం 49 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు తెలిపారు. ఈ నిధులతో చేపట్టబోయే పనులకు త్వరలోనే ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తో కలిసి మున్సిపల్ పాలకవర్గం శంకుస్థాపన చేసి, పనులను అధికారికంగా ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ మరియు ఇతర అధికారులతో కలిసి చైర్మన్ పుల్కం రాజు శుక్రవారం డంప్ యార్డ్ పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల నిర్వహణపై సమీక్షించారు.స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ, పూర్తి సహాయ సహకారాల వల్లే ఈ నిధులు మంజూరయ్యాయని మున్సిపల్ చైర్మన్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నేతృత్వంలో వేములవాడ పట్టణ అభివృద్ధి రూపురేఖలను పూర్తిగా మారుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పట్టణ ప్రజలకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తమ పాలకవర్గం ప్రత్యేక కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు, అభివృద్ధి పనుల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరెళ్ల బాధితుడు మృతి చెందిన పట్టించుకునే నాథుడే లేడా!

### కుటుంబాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఉంది – టిఆర్ఎస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి మజీద్...



**సిరిసిల్ల టౌన్ జూలై 18(ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నేరెళ్ల గ్రామంలో 11 జులై, 2017న ఇసుక లారీ ఢీకొట్టడంతో గంధం మల్లేష్ మృతి చెందగా గ్రామస్తులు ధర్నా చేసినందుకు అప్పటి ప్రభుత్వం 8 మంది పై థర్డ్ డిగ్రీ చేయించి జైలుకు పంపించగా విడుదలయ్యాక అనారోగ్యాలతో బాధపడుతున్న బాధితులలో ఒకరైన గంధం గోపాల్ ఖరీదైన వైద్యం చేయించుకోలేక అనారోగ్యంతో ఈ నెల 10న మృతి చెందాడు. వారం రోజులు అవుతున్న కూడా ప్రభుత్వం, సంఘటనకు కారణమైన నాయకులు ఎవ్వరు పట్టించుకోకపోవడంతో టిఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత ఆదేశానుసారం శనివారం టిఆర్ఎస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ మజీద్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మృతుని ఇంటికి వెళ్లి భార్య, పిల్లలను పరామర్శించి బియ్యం, కొంత నగదు ఇచ్చి ఆత్మస్థైర్యం కల్పించారు. ఈ సందర్భంగా మజీద్ మాట్లాడుతూ నేరెళ్ల బాధితులకు తమ పార్టీ అధినేత కవితక్క ఎప్పటికీ అండగా ఉంటారన్నారు. గత ప్రభుత్వంలో పగలనక, రాత్రనక లారీల ద్వారా నిత్యం వందల లారీలు రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి ఇసుకను తరలించడం జరిగిందన్నారు. లారీల శబ్దాలకు రాత్రి వేళలో నిద్రలు లేక గ్రామస్తులు ఫిర్యాదులు చేసిన ఎవ్వరు పట్టించుకోలేదన్నారు. ఈ క్రమంలోనే ఇసుక లారీ ఢీకొట్టడంతో తమ గ్రామస్తుడు మృతి చెందితే ఆవేశంలో గ్రామస్తులందరూ ఆ ఇసుక లారీని తగలబెట్టారు. దాంతో కొంతమందిపై అప్పటి ప్రభుత్వం కేసులు పెట్టించి థర్డ్ డిగ్రీ చేయించారు. జైలు నుంచి వచ్చిన ఎనిమిది మంది తీవ్ర అనారోగ్యాలతో డబ్బులు లేక ఖరీదైన వైద్యం చేసుకోలేకపోయారు. గత ఎన్నికలు రావడంతో అన్ని పార్టీలు ఆదుకుంటామంటూ ఎన్నికలు అయిపోయాక మోసం చేసినట్లు బాధితులు తెలపడం జరిగిందన్నారు. బాధితుడు గోపాల్ మృతి చెందిన ఆ నిరుపేద కుటుంబాన్ని ఇప్పటికైనా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో మజీద్ తోపాటు కదిరే భాస్కర్ గౌడ్ , సయ్యద్ జావిద్, మార్వాడి దేవరాజు, ఓర్సు అశోక్ , మండపల్లి రవి, సిద్ధూ ఉన్నారు. మృతునికి భార్య లావణ్య, పెండ్లి అయిన కూతురు అక్షిత, పెండ్లికి ఎదిగిన కూతురు నిక్షిత, మైనర్ కుమారుడు అభినయ్ లు ఉన్నారు.

## ఎల్లారెడ్డిపేటలో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభం



**ఎల్లారెడ్డిపేట జూలై 18 (ప్రజా జ్యోతి )**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిషన్ దాస్ పేట ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించిన గ్రామ సర్పంచి ఎలగందుల నర్సింలు పాలకవర్గ సభ్యులు ఎంఈఓ కృష్ణహరి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు మానస ప్రీ ప్రైమరీ టీచర్ తదితరులు పాల్గొన్నారు

## పేదవారికి మనవంతుగా ఒక్కపూటైనా కడుపు నిండా భోజనం అందిద్దాం



**వేములవాడ,జులై,18:ప్రజాజ్యోతి.** దాతలసహకారంతోఅన్నార్తుల ఆకలితీరుస్తున్నమైవేములవాడ చారిటబుల్,ట్రస్ట్ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1925 రోజు లుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున టీటీడీ ధర్మశాల రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా వేములవాడ వాస్తవ్యులు కోడం శ్రీ సాయి హ ర్ష పుట్టినరోజు సందర్భంగా వీరి అమ్మానాన్న నాగరాజు లత దంపతులు మర్రిపల్లి వాస్తవ్యులు చిరంజీవి పెరుక విఘ్నేష్ పటేల్ పుట్టిన రోజు సందర్భంగా వీరి అమ్మా నాన్న దేవయ్య పటేల్ శ్రీలత దంపతులు చిరంజీవి గుండెల్లి ద్వారకనాథ్ పుట్టిన రోజు సందర్భంగా వీరి అమ్మ నాన్న విజయ్ కుమార్ నవ్యశ్రీ దంపతులు పుట్టినరోజు సందర్భంగా సిరిసిల్ల వాస్తవ్యులు కూరపాటి శ్రీధర్ దంపతులు పుట్టిన, పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూట అన్నదానం చేయలనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్ట్ నంబరు 92469 39388 కు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.నేటి కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ వొడ్యాల వేణు నాగుల చంద్రశేఖర్ పొలాస రాజేందర్ సగ్గు రాహుల్ పసుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల ఉక్కుపాదం

**మూడు ట్రాక్టర్లు సీజ్.. ముగ్గురు నిందితులపై కేసులు నమోదు**



**కరీంనగర్ క్రైం, జూలై 18, (ప్రజాజ్యోతి):** అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై కరీంనగర్ రూరల్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు.వేర్వేరు ఘటనల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని ముగ్గురు నిందితులపై కేసులు నమోదు చేశారు.కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం పోలీసులు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా,చేగుర్తి గ్రామానికి చెందిన ఆకుల సాయికిరణ్,ఎలుకపల్లి ప్రశాంత్ ప్రభుత్వ అనుమతులు లేకుండా మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తవ్వి ట్రాక్టర్లలో తరలిస్తున్నట్లు గుర్తించారు.దుర్శేడ్ గ్రామ బస్ స్టాప్ వద్ద వారిని అదుపులోకి తీసుకుని రెండు ట్రాక్టర్లను సీజ్ చేశారు. అదేవిధంగా, శుక్రవారం దుర్శేడ్ గ్రామానికి చెందిన నేరెళ్ల ఆంజనేయులు మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా తీగలగుట్టపల్లి ఎల్లమ్మ గుడి సమీపంలో పోలీసులు పట్టుకుని మరో ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు.ఈ మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి, నిందితులపై కేసులు నమోదు చేసి తదుపరి న్యాయపరమైన చర్యల నిమిత్తం కోర్టుకు తరలించినట్లు కరీంనగర్ రూరల్ సీఐ ఎ. నిరంజన్ రెడ్డి తెలిపారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ,అవసరమైతే సస్పెక్ట్ షీట్లు కూడా తెరుస్తామని హెచ్చరించారు.

# పత్తిపాక పాఠశాలలో పేరెంట్-టీచర్ సమావేశం

**- విద్యాభివృద్ధికి తల్లిదండ్రుల సహకారం అవసరం**

**- ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న**




**ధర్మారం,జూలై18(ప్రజా జ్యోతి):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన తొలి పేరెంట్-టీచర్ మీటింగ్ (పీటీఎం) శనివారం ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న అధ్యక్షతన జరిగిన సమావేశానికి సుమారు 40 మంది తల్లిదండ్రులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు.ప్రతి రోజు విద్యార్థులకు ఇచ్చే హోంవర్క్‌ను తల్లిదండ్రులు పరిశీలించి,సమయానికి పూర్తి చేసేలా చూడాలని సూచించారు.విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాల పంపిణీ పూర్తయిందని తెలిపారు.గణిత విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు ప్రతి విద్యార్థి విద్యా ప్రగతి,ప్రవర్తన,అభ్యాస స్థాయిపై తల్లిదండ్రులకు వివరించారు.మధ్యాహ్న భోజన పథకం అమలు, పాఠశాల పరిశుభ్రత,విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ అంశాలపై చర్చించారు.ఎఫ్ఎల్ఎన్ లక్ష్యాల సాధన కోసం ప్రతిరోజూ సాయంత్రం రెమిడియల్ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ నెలాఖరులో నిర్వహించే బేస్‌లైన్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని, ప్రతిరోజూ తప్పనిసరిగా పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు.సమావేశం అనంతరం తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత, శారద,సునీల్,అరుణశ్రీ, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ ప్రేమ్ సాగర్,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ట్రైనీ డీఎస్పీలకు సీపీ గౌస్ ఆలం పాఠాలు

**-దేశాన్ని కుదిపిన పిఎంజె కేసు... ట్రైనీలకు పాఠ్యాంశం**

**-కేసు ఛేదన వెనుక అసలు వ్యూహాలు బోధించిన సీపీ**

**- పిఎంజె కేసు ఛేదనపై ప్రత్యేక శిక్షణ**

**- డీజీపీ ఆదేశాలతో పోలీస్ అకాడమీలో సెషన్**



**కరీంనగర్ క్రైం, జూలై 18, (ప్రజాజ్యోతి):** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పిఎంజె జ్యువెలరీ డెకాయిటీ కేసు ఛేదన ఇప్పుడు పోలీసు శిక్షణలో కేస్ స్టడీగా చోటు దక్కించుకుంది.తెలంగాణ పోలీసుల ప్రతిష్టను దేశస్థాయిలో నిలబెట్టిన ఈ ఆపరేషన్‌ను హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న 112 మంది గ్రూప్-1 ట్రైనీ డీఎస్పీలకు ప్రత్యేకంగా వివరించారు.రాష్ట్ర డీజీపీ సి. వి. ఆనంద్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఐపీఎస్ సుమారు మూడున్నర గంటల పాటు కేసు దర్యాప్తు వెనుక ఉన్న వ్యూహాలు, సాంకేతిక ఆధారాల సేకరణ,నిందితుల కదలికలను గుర్తించిన విధానం,అంతర్రాష్ట్ర సమన్వయం వంటి కీలక అంశాలను వివరించి ట్రైనీ అధికారులకు ప్రాక్టికల్ అవగాహన కల్పించారు.

**హైటెక్ నేరం... హైటెక్ దర్యాప్తుతోనే ఛేదన!**

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరానికి పాల్పడిన నిందితులను తెలంగాణ పోలీసులు తమ ఆధునిక సాంకేతిక టూల్స్, డిజిటల్ విశ్లేషణ,నిఘా వ్యవస్థల సహాయంతో గుర్తించి కేసును విజయవంతంగా ఛేదించిన తీరు ట్రైనీ అధికారులను ఆకట్టుకుంది. క్లిష్టమైన కేసుల్లో సాంకేతికతతో పాటు క్షేత్రస్థాయి సమాచార సేకరణ ఎంత కీలకమో ఈ సందర్భంగా వివరించారు.

**ఆరు రాష్ట్రాల్లో వేట.. 8 మంది నిందితుల అరెస్ట్..**

ఈ కేసు దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాలు తెలంగాణతో పాటు బీహార్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఒడిశా, మహారాష్ట్ర (ముంబై), కర్ణాటక (బెంగళూరు) ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చేపట్టాయి.వివిధ రాష్ట్రాల పోలీసుల సమన్వయంతో ముగ్గురు ప్రధాన నిందితులతో పాటు సుబోధ్ సింగ్ సహా మొత్తం 8 మంది నిందితులను అరెస్ట్ చేయడంలో పోలీసులు విజయం సాధించారు.

**టీమ్‌వర్క్ ఉంటే అసాధ్యమేదీ లేదు...**

ఈ కేసు విజయానికి పై అధికారుల మార్గదర్శకత్వం,వివిధ రాష్ట్రాల పోలీసుల సహకారం,కరీంనగర్ కమిషనరేట్ అధికారుల సమష్టి కృషే ప్రధాన కారణమని సీపీ గౌస్ ఆలం తెలిపారు.సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే కాకుండా,ఫీల్డ్ ఇంటెలిజెన్స్,పట్టుదల,నిరంతర శ్రమ ఉంటే ఎంత క్లిష్టమైన కేసునైనా ఛేదించవచ్చని ట్రైనీ అధికారులకు సూచించారు.క్షేత్రస్థాయి అనుభవాలు పంచుకున్న అధికారులుశిక్షణ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి,రూరల్ ఏసీపీ విజయకుమార్‌తో పాటు ఇన్‌స్పెక్టర్లు సృజన్ రెడ్డి, శ్రీనివాస్, రమేష్, తిరుమల్, ప్రకాష్, సరిలాల్ తదితర అధికారులు పాల్గొని నిందితులను పట్టుకునే క్రమంలో ఎదురైన సవాళ్లు, అనుసరించిన వ్యూహాలను వివరించారు.

**భవిష్యత్ పోలీసింగ్‌కు కరీంనగర్ మోడల్...**

ఒకప్పుడు రాష్ట్రాన్ని ఉలిక్కిపడేలా చేసిన పిఎంజె జ్యువెలరీ దోపిడీ కేసు ఇప్పుడు ట్రైనీ డీఎస్పీలకు ప్రాక్టికల్ పోలీసింగ్‌కు మార్గదర్శకంగా మారడం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌కు మరో అరుదైన గుర్తింపుగా నిలిచింది. ఈ కేస్ స్టడీ భవిష్యత్ పోలీసు అధికారులకు క్లిష్టమైన నేరాల దర్యాప్తులో విలువైన అనుభవాన్ని అందిస్తుందని అధికారులు పేర్కొన్నారు.



## విగ్రహాల ముసుగులను తొలగించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**తిమ్మాపూర్, జులై 18 ( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంలో నెలకొల్పిన బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రాం విగ్రహాలకున్న ముసుగులను ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శనివారం ఆవిష్కరించారు. అనంతరం వెంకటయ్య మాట్లాడుతూ విగ్రహాల ఆవిష్కరణకై ఏడాది క్రితం మండలంలోని అన్ని పార్టీలు ఐక్యంగా ఏర్పడి నిరాహార దీక్ష చేస్తే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే మాటతో దీక్షను విరమించి నేడు విగ్రహాలను ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఆవిష్కరణకు అనుమతిచ్చిన ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి,మంత్రి పొన్నం, ఎమ్మెల్యే కవ్వంపల్లికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎవరైనా నేటి నుంచి విగ్రహాలకు ముసుగులు కప్పి రాజకీయాలు చేస్తే వాళ్ళను ఎస్సీ, ఎస్టీ కమిషన్ తరపున జైలుకు పంపిస్తానని వెంకటయ్య హెచ్చరించారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు లక్ష్మీనారాయణ, అంబేద్కర్ సంఘం నాయకులు వంతడుపుల సంపత్, ఆంజనేయులు, నాయకులు సుగుర్తి జగదీశ్వర చారి, వడ్లూరి శంకర్, సంఘపట్ల మల్లేశం, బోయిన తిరుపతి, మేకల మహేష్, కోయడం మురళి, నగునూరి వంశీ, తాళ్లపల్లి నందకిషోర్, ఎలకపల్లి పరశు రాములు, పాశం అశోక్ రెడ్డి, మేకల సునీల్, సముద్రాల మల్లేష్ తదితరులు విగ్రహాల ఆవిష్కరణలో పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా హార్వెస్టర్స్ యూనియన్ అధ్యక్షుడిగా కోలుగూరి రాము ఎన్నిక



**వీణవంక, జూలై 18 (ప్రజాజ్యోతి):** మండలంలోని కొండపాక గ్రామంలో హార్వెస్టర్స్ ఓనర్స్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో హార్వెస్టర్స్ యూనియన్ నూతన అధ్యక్షుడిగా కోలుగూరి రామును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు, హార్వెస్టర్స్ ఓనర్లు ఆయనకు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానిస్తూ అభినందనలు తెలిపారు. నూతన కమిటీ ఎన్నిక అనంతరం సభ్యులంతా కలిసి కోర్కల్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, వ్యవసాయ రంగం సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. రైతుల శ్రమకు తగిన ఫలితం లభించి ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కోలుగూరి రాము మాట్లాడుతూ, హార్వెస్టర్స్ యూనియన్ సభ్యులందరూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. రైతుల సంక్షేమం, హార్వెస్టర్స్ ఓనర్ల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానన్నారు. రైతులకు కోతల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యంత్రాలను అందుబాటులో ఉంచేందుకు యూనియన్ తరపున సమన్వయంతో పనిచేస్తామని చెప్పారు. సభ్యుల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేసి, యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. హార్వెస్టర్స్ ఓనర్లు మాట్లాడుతూ, కోలుగూరి రాము నాయకత్వంలో యూనియన్ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రైతులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు యంత్రాల నిర్వహణ, పరస్పర సహకారంతో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసర్ల సుధాకర్, సంగెం సారయ్య, ఈదునూరి రాజేందర్‌తో పాటు పలువురు హార్వెస్టర్స్ ఓనర్లు, యూనియన్ సభ్యులు, రైతులు పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.

# నీటి రాజకీయాలు మానుకోవాలి:

## –వావిలాల సత్యనారాయణ



**వీణవంక, జూలై 19 (ప్రజాజ్యోతి)** నీటి అంశంపై రాజకీయాలు చేయడం మానుకోవాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వావిలాల సత్యనారాయణ అన్నారు. వీణవంక మండలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి హరీష్ రావు మూడు నెలల అవకాశం ఇస్తే రైతులకు నీరు అందిస్తానని చేసిన వ్యాఖ్యలు బాధాకరమని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో విఫలమైన నాయకులు ఇప్పుడు రైతుల సంక్షేమం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, రైతుల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. రైతుల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని కించపరిచేలా నిరాధార విమర్శలు చేయకుండా, ప్రజలకు ఉపయోగపడే అంశాలపై మాట్లాడాలని బీఆర్ఎస్ నాయకులకు సూచించారు. రైతులను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు మానుకోవాలని వావిలాల సత్యనారాయణ హెచ్చరించారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షున్ని పరామర్శించిన కమాన్పూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**ముత్తారం జూలై,18 (ప్రజా జ్యోతి)** మండలంలోని కేసనపల్లి గ్రామంలోనీ మాజీ జిల్లా ఉపఅధ్యక్షుడు చొప్పరి సదానందం తండ్రి లింగయ్య, ఇటీవల మృతి చెందిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులను కమాన్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కరీంనగర్ జిల్లా మాజీ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలేటి మారుతి, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్, శనివారం చొప్పరి సదానందం స్వగృహంలో కలిసి లింగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మామిడి ప్రకాశం దశకర్మలో పాల్గొన్న తనుశ్రీ సీఎండీ ఎలుక సంతోష్



**తిమ్మాపూర్ జూలై 18 ( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామనికి చెందిన మామిడి అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి తండ్రి మామిడి ప్రకాశం ఇటీవల కాలంలో మృతి చెందగా శనివారం పదిరోజుల కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తనుశ్రీ సిఎండి ఎలుక సంతోష్,అలాగే కుటుంబ సభ్యులు ఎలుక రాజు, దేవన్న,రేణికుంట సర్పంచ్ ఆంజనేయులు,ఎలుక శ్రీధర్,తను శ్రీ మేనేజ్మెంట్ నిర్వాహకులు రఘుపతి, సంతోష్ నాయక్, శ్రీనివాస్, అంజన్న,సంపత్, తిమ్మాపూర్ మండల రిపోర్టర్ కొంపెల్లి శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజమార్గం: జడ్జి దుర్గం గణేష్



**సుల్తానాబాద్: జులై 18(ప్రజా జ్యోతి)** రాజీ మార్గమే రాజమార్గమని, లోక్ అదాలత్‌ల ద్వారా ఇరు వర్గాలకు సత్వర న్యాయం అందుతుందని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. శనివారం స్థానిక మున్సిఫ్ కోర్టు ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక లోక్ అదాలత్‌లో క్రిమినల్, చెక్ బౌన్స్, కుటుంబ వివాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, సివిల్ తదితర పలు కేసులు రాజీ ద్వారా పరిష్కరించినట్లు కోర్టు అధికారులు తెలిపారు.

## కోతి మృతికి గ్రామస్తుల నివాళి.. అంత్యక్రియలు నిర్వహించిన సర్పంచ్



**వీణవంక, జూలై 18 (ప్రజాజ్యోతి)** మండలంలోని కోర్కల గ్రామంలో ఓ కోతి మృతి చెందడంతో గ్రామ సర్పంచ్ పూదరి రమ్యకృష్ణ అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామస్తుల సహకారంతో కోతికి సంప్రదాయబద్ధంగా అంతిమ సంస్కారాలు నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పూదరి రమ్యకృష్ణ అనిల్ గౌడ్ మాట్లాడుతూ, మనుషులతో పాటు జంతువులు కూడా ప్రకృతిలో అంతర్భాగమని, వాటి పట్ల దయ, కరుణ, బాధ్యతతో వ్యవహరించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమన్నారు. మూగజీవాల పట్ల మానవత్వాన్ని చాటేలా గ్రామస్తులు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొని కోతికి నివాళులర్పించారు.

## కోర్టు కానిస్టేబుల్ దేవరాజుకు సీపీ ప్రశంసలు



**సుల్తానాబాద్, జూలై 18: (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌లో విధులను సమర్థంగా నిర్వహిస్తూ, కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా కృషి చేసిన కోర్టు కానిస్టేబుల్ దేవరాజును పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, అడ్మిన్ డీసీపీ శ్రీనివాస్ అభినందించారు. న్యాయస్థానాల్లో సమన్వయంతో పనిచేస్తూ మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. దేవరాజు సేవలను సీపీ ప్రశంసించారు.

## అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక వసతుల తనిఖీ



**మేడిపల్లి జూలై 18 ప్రజా జ్యోతి** జగిత్యాల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని మేడిపల్లి మండలంలోని వల్లంపెల్లి, కల్వకోట అంగన్వాడి కేంద్రాలను సీడీపీఓ జయప్రద శుక్రవారం సందర్శించారు. కేంద్రాల నిర్వహణ, మౌలిక వసతులు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మిషన్ భగీరథ పైప్‌లైన్‌ను స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి తనిఖీ చేసిన అనంతరం అర్హులైన లబ్ధిదాంలకు టేక్ హోమ్ రేషన్ (టీహెచ్ఆర్) పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సట్టా భూమేష్, గుగ్గిళ్ల రమేష్, ఆర్డబ్ల్యూ ఎస్ డీఈవీ తార, ఏఈ శివాని, పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్, ఇళయ చంద్ర, ఐసీడీఎస్ సూపర్వైజర్లు మమత, షైనీ మాథ్యూ, భాగ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు శారద, స్వప్న, బాలభారతి, సుమలత, పద్మతో పాటు గ్రామ పెద్దలు, లబ్ధిదారులు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## రైతులు, కూలీల హక్కుల పరిరక్షణకు చర్యలు చేపట్టాలి: సిఎంసీ సమావేశంలో తీర్మానం



**వీణవంక, జూలై 18 (ప్రజాజ్యోతి)** డబ్ల్యూడబ్ల్యూఎఫ్--బీసీఐ, నవక్రాంతి ఎఫ్‌పీసీఎల్ ఆధ్వర్యంలో శనివారం వీణవంక మండలంలో కామన్ మానిటరింగ్ కమిటీ (సీఎంసీ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రీవెన్స్ (ఫిర్యాదుల) పరిష్కార వ్యవస్థ, బాల కార్మికుల నిర్మూలన, లింగ సమానత్వం (జెండర్ ఈక్వాలిటీ),రైతులు--వ్యవసాయ కూలీల హక్కుల పరిరక్షణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా రైతులు, వ్యవసాయ కూలీల హక్కులను కాపాడేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సభ్యులు సూచించారు. బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడంతో పాటు, బలవంతపు కూలీ వ్యవస్థకు ఎలాంటి అవకాశం లేకుండా చూడాలని నిర్ణయించారు. రైతులు, కూలీలు తమ హక్కుల పరిరక్షణ కోసం సంఘాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని అభిప్రాయపడ్డారు. అలాగే కూలీల పట్ల ఎలాంటి వివక్ష చూపకుండా సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. కూలీల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, హింస, వేధింపులు లేని సురక్షితమైన పని వాతావరణాన్ని గ్రామ స్థాయిలో కల్పించేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో కామన్ మానిటరింగ్ కమిటీ సభ్యులు అప్పని హరీష్ వర్మ, అప్పని కొమురయ్య, అమ్మ రమ, అర్సం విజయ, బీసీఐ ఫీల్డ్ ఫెసిలిటేటర్ సౌజన్యతో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కష్టంలో తోడు.. స్నేహానికి నిలువెత్తు నిదర్శనం

**-1997--98 బ్యాచ్ మానవత్వానికి నిదర్శనం..**

**-రూ.18,116 నగదు, 50 కేజీల బియ్యం అందజేత**



**వీణవంక, జూలై 18 (ప్రజాజ్యోతి)** కష్టకాలంలో మిత్రుడి కుటుంబానికి అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటారు వీణవంక మండలంలోని గంగారం గ్రామానికి చెందిన 1997--98 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు. అదే గ్రామానికి చెందిన తమ చిన్ననాటి స్నేహితుడు మడికొండ కోమల్ భార్య మడికొండ రజిత క్యాన్సర్ వ్యాధితో ఇటీవల మృతి చెందడంతో, ఆ కుటుంబానికి ఆర్థికంగా చేయూతనందించేందుకు ముందుకొచ్చారు. మిత్రులంతా స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి రూ. 18,116 నగదుతో పాటు 50 కేజీల బియ్యాన్ని కోమల్ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా "కష్టసమయంలో మిత్రుడికి తోడుగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత. చిన్న సహాయం అయినా బాధిత కుటుంబానికి ధైర్యాన్నిస్తుంది" అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల రవీందర్, నేరెళ్ల సతీష్, పెద్ది విశ్వనాథ్ రెడ్డి, సత్యం, బి. తిరుపతి, ఎండి ఉమర్, శ్యామల, ధనలక్ష్మి, పద్మ తదితర చిన్ననాటి మిత్రులు పాల్గొని బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మిత్రుల ఈ సేవాభావాన్ని గ్రామస్థులు అభినందిస్తూ, కష్టాల్లో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం నిజమైన స్నేహానికి నిదర్శనమని కొనియాడారు.

## ముస్తాబాద్‌లో హత్య కేసు నమోదు.. భార్య, కుమారుడు అరెస్ట్ దిశగా దర్యాప్తు



**ముస్తాబాద్, జూలై 18 ( ప్రజా జ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ గ్రామంలోని కేఎస్ఆర్ నగర్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో జరిగిన హత్య ఘటన కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం, మహమ్మద్ షాదుల్ అనే వ్యక్తి ప్రతిరోజూ మద్యం సేవించి ఇంటికి వచ్చి తన భార్య హఫీజా, కుమారుడు అఫ్రషిన్‌ను వేధించేవాడని తెలిపారు. ఈ వేధింపులు భరించలేక ఇద్దరూ అతన్ని హత్య చేయాలని నిర్ణయించుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ నెల 16వ తేదీ మధ్యాహ్నం సుమారు 1:30 గంటల సమయంలో షాదుల్ మద్యం సేవించి ఇంటికి రాగా, ముందుగా వేసుకున్న ప్రణాళిక ప్రకారం కుమారుడు అఫ్రషిన్ క్రికెట్ బ్యాట్‌తో, భార్య హఫీజా వైపర్‌కు ఉపయోగించే ఇనుప పైప్‌తో అతని మెడ, వీపుపై బలంగా దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన షాదుల్‌ను హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ జూలై 17వ తేదీ రాత్రి 11:30 గంటలకు మృతి చెందాడు. ముస్తాబాద్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా సిరిసిల్ల రూరల్ సీఐ, ముస్తాబాద్ ఎస్ఐ సంఘటనా స్థలాన్ని సందర్శించి ఆధారాలు సేకరించారు. పోలీసులు కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

# కమ్మునూరులో రూ.10 లక్షల సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శంకుస్థాపన





బీర్‌పూర్, జూలై 18 (ప్రజా జ్యోతి): బీర్ పూర్ మండలంలోని కమ్మునూరు గ్రామంలో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ శనివారం విస్తృతంగా పర్యటించారు. గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయానికి మంజూరైన రూ.10 లక్షల ప్రత్యేక నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శాస్త్రోక్తంగా భూమిపూజ చేసి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లోని దేవాలయాల అభివృద్ధికి, భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.

**కొల్వాయిలో 'వరద పాశం' పూజల్లో ఎమ్మెల్యే**

సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ బీర్ పూర్ మండలంలోని కొల్వాయి గ్రామంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని సీతారామ ఆలయ ఆవరణలో సాంప్రదాయబద్ధంగా ఏర్పాటు చేసిన ఈ 'వరద పాశం' కార్యక్రమంలో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు. వానలు బాగా కురిసి, పంటలు సమృద్ధిగా పండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ఆయన గ్రామస్తులతో కలిసి దేవునికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భీమేష్, తహసీల్దార్ సుజాత, ప్యాక్స్ చైర్మన్ నవీన్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు నారపాక రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నరేందర్, రామకిష్టు గంగాధర్ సర్పంచ్‌లు తోట శ్రీనివాస్, రంగు లక్ష్మణ్, రాజగోపాల్ రావు, చిక్రం మారుతి, సాగర్, సతీష్, నర్సయ్య, సుశీన్, హరీష్, శ్వేత రాజకుమార్, మాజీ సర్పంచ్ బండెల మరియ రాజేశంతో పాటు వివిధ శాఖల అధికారులు, మండల, గ్రామ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలే ధ్యేయంగా ,మండల బిజెపి కార్యవర్గ సమావేశం



ఎండపల్లి జులై 18, ప్రజా జ్యోతి జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం కొత్తపేట లో విస్తృతంగా జరిగింది,ఈ సమావేశంలో పార్టీ సంస్థాగత బలోపేతం, బూత్ స్థాయి నిర్మాణం, సభ్యత్వ నమోదు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం, అలాగే రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగం, రైతుల సమస్యలు, తాగునీటి కొరత, దెబ్బతిన్న రహదారులు, అవినీతి వంటి ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చించి పలు కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లి పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఎండపల్లి మండల అధ్యక్షులు రావు హనుమంతరావు , బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒరగంటి చంద్రశేఖర్ ధర్మపురి అసెంబ్లీ ఇన్‌చార్జ్ కన్నం అంజయ్య ,ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు ,జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి ,ఎస్ఐఆర్ ధర్మారం,ఎండపల్లి మండల ఇన్‌చార్జ్ లక్ష్మణ్ యువమోర్చా జగిత్యాల జిల్లా కార్యదర్శి ఈర్ల నవీన్ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం రమేష్ యువ మోర్చా అధ్యక్షులు జక్కుల సాగర్, కిసాన్ మోర్చ అధ్యక్షులు సబ్బు సంతోష్, బి ఎం ఎస్ అధ్యక్షులు అనంద్ మండల ప్రధాన కార్యదర్శులు పొన్నం నరేష్,మేడిపల్లి రాజశేఖర్, మంచికట్ల రవి , ఉపాధ్యక్షులు గోపనవేని గంగాచలం కట్కూరి వెంకటేష్, కార్యదర్శులు మామిడపల్లి రమేష్ , రమేష్, మీడియా కన్వీనర్ జెల్ల శ్రీనివాస్, శక్తికేంద్ర ఇన్‌చార్జ్‌లు, బూత్ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేచపల్లిలో ఘనంగా జగన్నాథుని కళ్యాణం: రూ.5 లక్షల నిధులు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



సారంగాపూర్, జూలై 18 (ప్రజా జ్యోతి):సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలో శ్రీ జగన్నాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ బాస మహేష్ కోరగా, రూ.5 లక్షల నిధులు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. దైవారాధన, ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత, సమాజంలో సౌభ్రాతృత్వం పెంపొందుతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఉండేడ లో పూర్వ ప్రాథమిక పాఠశాల తరగతులు ప్రారంభం ,



ఎండపల్లి,జులై 18 ప్రజా జ్యోతి జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని ఉండేడ ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక (ప్రీ–ప్రైమరీ) పాఠశాలలను శనివారం మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ తో కలిసి గ్రామ సర్పంచ్ ఆవుల మమత తిరుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రీ –ప్రైమరీ పాఠశాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను ఈ పాఠశాలకు పంపించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ఆవుల మమత తిరుపతి ఎండపల్లి మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ ఉపసర్పంచ్ పోతు రవి,వార్డ్ సభ్యులు గుండ మనోజ్, ప్రేమలత పాఠశాల విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు .

# ఎల్‌నినో ప్రభావం.. ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం

## రైతులకు ఏఈఓ సౌమ్య సూచన



బీమారం జూలై 18 ప్రజా జ్యోతి ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది సాధారణం కంటే వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) సౌమ్య సూచించారు. ఒడ్యాడ్ గ్రామంలో సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకుంటే పెట్టుబడి వ్యయం తగ్గడంతో పాటు పంట నష్టాలను నివారించవచ్చని తెలిపారు. నేల స్వభావానికి అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని, వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ వర్షపాతం పరిస్థితులకు అనుగుణంగా విత్తనాలు వేయాలని సూచించారు. నాణ్యమైన విత్తనాల వినియోగం, శాస్త్రీయ సాగు విధానాలు, సమతుల్య ఎరువుల వాడకం, సకాలంలో కలుపు నివారణ వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని కోరారు. రైతులకు అవసరమైన సహకారాన్ని గ్రామపంచాయతీ తరఫున అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో రైతులు మంతెన రాజేందర్, దండికం మోహన్, సురకంటి మోహన్ రెడ్డి, జగిడి గంగారెడ్డి, మ్యాకల గంగాధర్, జగిడి శంకర్, చంటి తదితరులు పాల్గొని పంటల ఎంపిక, సాగు విధానాలపై అధికారులతో చర్చించారు.

## ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ

**– ఎస్సై నరేశ్‌కుమార్**



**కొడిమ్యాల, జూలై 18, (ప్రజాజ్యోతి):**నేరాల నియంత్రణలో ప్రజల సహకారం అత్యంత కీలకమని కొడిమ్యాల ఎస్సై ఎ. నరేశ్‌కుమార్ అన్నారు. శనివారం ఓ ప్రకటనలో ఆయన పలు సూచనలు చేశారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించవద్దని, ఇళ్లకు తాళం వేసి బయటకు వెళ్లే సమయంలో తగిన భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మహిళలు ఒంటరిగా ప్రయాణించే సమయంలో వ్యక్తిగత భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రతి ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాల నివారణతో పాటు నేరాల ఛేదనకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఎస్సై తెలిపారు.

## ప్రమాదవశాత్తు చెరువులో నీట మునిగి వ్యక్తి మృతి





**ఎండపల్లి జులై 18, ప్రజా జ్యోతి** ప్రమాదవశాత్తు చెరువులో నీట మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన కొండాపూర్ లో చోటు చేసుకుంది. వెల్గటూర్ ఎస్సై పి ఉదయ్ కుమార్ కథనం మేరకు మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన ఎలుక లస్మయ్య( 68) గ్రామంలోని బర్రెలు మేపుకుంటూ జీవనం సాగిస్తున్న క్రమంలో రోజువారిలాగే శుక్రవారం ఉదయం గ్రామంలోని బర్రెలను మేపుకుంటూ చెరువు వద్దకు వెళ్ళాడని, రాత్రి అయిన కూడా తిరిగి ఇంటికి రాకపోగా, దాంతో తన భర్త జాడ గురించి వెతకగా, శనివారం ఉదయం చెరువులో తన శవం లభ్యమైనదని కాగా,తన భర్త లస్మయ్య ఇంటి నుంచి బర్రెలను మేపడానికి వెళ్తున్నప్పుడు బర్రెలు గ్రామా శివారులో గల చెరువులోకి పోగా, వాటిని తోలడానికి లస్మయ్య చెరువులోకి దిగగా, ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడని, అతని భార్య ఎలుక దేవేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ,దర్యాప్తు చేపట్టారు,

# గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు ఎంతో ముఖ్యం

**– మండల అభివృద్ధి అధికారి కృపాకర్,**



**ఎండపల్లి, జులై 18, ప్రజా జ్యోతి** గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధికి సర్పంచులు స్థానిక అవసరాలను గుర్తించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ,మండల అభివృద్ధి అధికారి కృపాకర్ సూచించారు శనివారం జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మండల అభివృద్ధి అధికారి కృపాకర్ మాట్లాడుతూ, గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు ఎంతో కీలకమని ప్రజల అవసరాలకు అనుగుణంగా పారదర్శకంగా ప్రణాళికల రూపొందించాలని సూచించారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధుల సద్వినియోగం పారిశుద్ధ్యం తాగునీరు విధి దీపాల నిర్వహణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు, గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో సర్పంచులు చొరవ తీసుకుని గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు, కాగా గ్రామాభివృద్ధికి ఎంత ముఖ్యమైన ఈ సమావేశంలో మహిళా సర్పంచ్‌ల స్థానంలో వారి భర్తలు పాల్గొనడం తీవ్ర విమర్శలకు దారితీసింది. సమావేశంలో అధికారులతో చర్చలు, సూచనలు, నిర్ణయాల ప్రక్రియలో ఎన్నిక కాని వ్యక్తులు పాల్గొనడం ఎంతవరకు సమంజసమని ,ప్రజలు ఓటేసింది మహిళా సర్పంచ్‌లకా.లేక వారి భర్తలకా? అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహిళలకు రాజకీయంగా అవకాశం కల్పించాలనే రాజ్యాంగ స్ఫూర్తిని ఇలాంటి చర్యలు దెబ్బతీస్తున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు,ఈ సదస్సులో అంబారిపేట వైద్యాధికారి డాక్టర్ లవ కుమార్ మండల వ్యవసాయ అధికారి మహేష్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి ,ఎంఈఓ హరికృష్ణ విద్యుత్ ఏ ఈ సమ్మయ్య పశు వైద్య అధికారి డాక్టర్ మనోజ్ ,ఏపిఎం తులసి మాతా , ఐసిడిఎస్ సూపర్వైజర్ అండాలు పంచాయతీ కార్యదర్శులు,సర్పంచ్లు పాల్గొన్నారు.

## మొక్కల్ని పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం



(కోరుట్ల రూరల్ ,ప్రజా జ్యోతి, జూలై 18) వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈరోజు మోహన్ రావు పేట గ్రామంలో సరికెల్ల లతి కనరేష్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చదానన్ని పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని మొక్కలు మానవానికి ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్నాయి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జానా వెంకటేష్, కార్యదర్శి నరసారెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో కాంగ్రెస్ హెల్ప్ డెస్క్..



**మెట్‌పల్లి, జూలై 18, ప్రజా జ్యోతి:**మెట్‌పల్లి పట్టణంలోని 3వ వార్డులో నిర్వహించిన 'సార్' దరఖాస్తుల నమోదు కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా ముగిసింది. దరఖాస్తుల నమోదు సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల సూరి తన మిత్ర బృందంతో కలిసి ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ప్రజలకు అండగా నిలిచారు.శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిరంతరంగా సేవలందించిన బర్ల సూరి, ఆయన బృందం సాంకేతిక అవగాహన లేని వృద్ధులు, మహిళలు, సామాన్య ప్రజల దరఖాస్తులను స్వయంగా పూర్తి చేస్తూ సుమారు 200 మందికి పైగా లబ్ధిదారులకు సహాయం అందించారు.ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, మెట్‌పల్లి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రైసోద్దీన్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ, దరఖాస్తుల ప్రక్రియలో పూర్తి సహకారం అందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.ఎండ, వానలను సైతం లెక్కచేయకుండా ప్రజా సేవను లక్ష్యంగా పెట్టుకుని హెల్ప్ డెస్క్ నిర్వహించిన బర్ల సూరి, ఆయన మిత్ర బృందానికి 3వ వార్డు ప్రజలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఎల్ఓ అనురాధ విజయలక్ష్మి, స్థానిక కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక శిక్షణ

**కొడిమ్యాల, జూలై 18,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు శనివారం ప్రత్యేక వ్యక్తిత్వ వికాస తరగతులను ప్రారంభించారు. ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాల మేరకు ప్రతి శనివారం ఈ తరగతులు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి. గోపాల్ తెలిపారు. ఇవి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్టూడెంట్ కౌన్సిలర్ డాక్టర్ పి. తిరుపతి "లక్ష్యాలు-- ఆశయాలు" అంశంపై మాట్లాడారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకొని పట్టుదల, క్రమశిక్షణ, అంకితభావం, ప్రణాళికతో కృషి చేస్తే విజయాన్ని సాధించవచ్చని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.